కలెక్టర్‌కు డైరీ అందజేత

మహబూబ్‌నగర్: జిల్లా కలెక్టర్ జి రవినాయక్‌కు టీఎస్‌పీఎస్‌ఈయూ డైరీ ని బుధ వారం తన ఛాంబర్లో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు సనా తన బాలస్వామి మాట్లాడుతూ.. కలెక్టర్ కార్యాలయంలో ఎక్కువ సంఖ్యలో సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొని ఏప్రిల్ 16న జరిగే మార్చ్ ర్యాలీ కరపత్రాలను వివిధ డిపార్ట్మెంట్‌లలోని సీపీఎస్ ఉద్యోగులకు ఇచ్చి ర్యాలీ ఉదయం 9:30 గంటలకు అర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లోని అమరవీరుల స్థూపం నుంచి ప్రారం భించనున్నట్లు తెలిపారు. సీపీఎస్ మిత్రులందరూ సకాలంలో వచ్చి ర్యాలీకీ సహ కరించగలరని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చంద్రకాంత్, అడ్వైసర్ గోవర్ధన చారీ, వెంకటయ్య గౌడ్, జ్ఞానేశ్వర్ రెడ్డి, కర్ణయ,


జిల్లా బాధ్యులు శ్రీధర్, షంషేర్, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు న్యాయం చేయండి

మహబూబ్ నగర్: రాష్ట్రంలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ పరీక్షలు రాస్తూ నష్టపోతున్న నిరుద్యోగులకు న్యాయం చేయాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ మహబూబ్నగర్ జిల్లా కో-ఆర్డినేటర్ రవిప్రకాష్ జడ్చర్ల నియోజకవర్గం కో- ఆర్డినేటర్ మరియమ్మ డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ జి.రవి నాయక్‌కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నీళ్ల, నిధులు నియామకాలకోసం పోరాడి సాధించుకున్న తెలంగాణలో ఉద్యోగాలు కల్పించడంలో బీఆర్ఎస్ పార్టీ ఘోరంగా విఫలమైందని వారు ఆరోపించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై సమగ్ర విచా రణ జరిపించి, చట్టం ప్రకారం వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సామెల్ తదితరులు పాల్గొన్నారు.

ఎండలు బాబోయ్.. ఎండలు

- రాత్రి, పగలు ఉక్కపోత • 40 డిగ్రీలకు చేరిన ఉష్ణోగ్రతలు • వ్యవసాయ కూలీలు, రైతులకు అవస్థలు
- నిర్మాణ రంగం, ఉపాధి, ఫూట్‌పాత్ వ్యాపారులకు తిప్పలు • వాతావరణంలో మార్పుతోనే పెరుగుతున్న ఉష్ణోగ్రతలు





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

పగలు ఎండలు చిమ్ముతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని పలు మండలాల్లో అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరుకున్నాయి. కృష్ణానది సమీపంలో ఉండే ప్రజలు పగులు, రాత్రి రెండు పూటలా ఉక్కపోతకు గురవుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతతో వ్యవసాయ కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు, ఉపా ధి రంగం, ఫూట్‌పాత్ వ్యాపారులు వడదెబ్బకు గురవుతున్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులతోపాటు కాలుష్యం కాటు జిల్లా ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమవుతున్నాయని పలువురు అనుభవజ్ఞులు అంటున్నారు. పడమటి జిల్లా అయిన నారాయణపేటలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. గతేడాది అత్యల్ప ఉష్ణోగ్రతతో ఇక్కడ భూతాపం తగ్గలేదు. ముఖ్యంగా బాలానగర్, రాజా పూర్, జడ్చర్ల, బూత్పూరు, అడ్డాకుల, కొత్తకోట, పెబ్బేరు మండలాల పరిధిలో వివిధరకాల పరిశ్రమలు ఉన్నాయి. పోగ, కాలుష్యంతో కూడిన వ్యర్థజలాలు సైతం వా తావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. ప్లాస్టిక్ వినియోగం పెరగడంతో ఇక్కడి ప్రాంతాలకు అధిక ఉష్ణోగ్రతలకు ఉక్కిరి బిక్కిరవుతున్నాయి. పరిశ్రమల నుంచి వెదజల్లే కాలుష్యం నివారించాలంటే చాలాసార్లు వినతిపత్రం ఇచ్చినా.. ఉపయోగం లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, గద్వాల జిల్లాలది వింత పరిస్థితి. ఇక్కడ రిజర్వాయర్లు ఉన్నాయి. వనపర్తి జిల్లా పరిధిలో ఉండే రిజర్వాయర్లు అధ్వానంగా వేడెక్కి నిధానంగా చల్లబడుతాయి. రాత్రి సమయంలో ఆలస్యంగా చల్లబడటం ద్వారా రిజర్వాయర్ల ద్వారా వచ్చే గా లులు.. వేడిగాలులతో జిల్లా ప్రజలు రాత్రిపూట తట్టుకోలేకపోతున్నారు. గద్వాల ది అదే పరిస్థితి ఉంది. జూరాలతోపాటు ఇతర రిజర్వాయర్ల ద్వారా వచ్చే వేడి గాలికి తట్టుకోలేకపోతున్నారు. నాగర్‌కర్నూల్ పరిస్థితి మరిదారుణంగా ఉంది. ముఖ్యంగా నల్లమల నుంచి వచ్చే గాలి వేడిగా ఉంటుంది. కృష్ణ, తుంగబద్ర, బీమా నదులు ఉన్నాయి. వీటిద్వారా వచ్చే గాలి 35డిగ్రీలకు పైగానే ఉంటుంది. ఈ పరిస్థితి నుంచి ప్రజలను రక్షించడా:కి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనే పలు పార్టీలు ప్రజాసంఘాల వారు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్న చిరువ్యాపారులు

జిల్లాలో రబీ వ్యవసాయ పనులు ఇంకా జరుగుతూనే ఉన్నాయి.

మిర్చి, వరి, వేరుశనగ, మక్క వంటి పంటల సాగులో రైతులు ఉన్నారు. ముఖ్యంగా ఉపాధిరంగం, ఫూట్ పాత్‌ల్లో చిరువ్యాపారులు పనిచేస్తున్నారు. పంట సాగులో ఉన్న రైతాంగంతోపాటు కూలీలకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావం పడుతోంది. దీంతో చాలామంది కూలీలకు వడ దెబ్బతగిలి వీరేచనాలకు గురవుతున్నారు. ముఖ్యంగా ఉపాధిపనులు చేసుకునే కూలీలకు మధ్యాహ్నం నీడకోసం టెంట్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. గతంలో ఇచ్చిన టెంట్లుపూర్తిగా పగలిపోయాయి. ఇప్పుడు కొత్తగా నీటకోసం టెంట్లు ఏర్పాటు చేయడమేగాక తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

యురేనియన్ తవ్వకాలపై బీజేపీది ద్వంద వైఖరి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆర్ శ్రీనివాస్



నవతెలంగాణ -మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నల్లమలలో యూరేనియం తవ్వకాలను జరపాలని కేంద్రప్రభుత్వం చూస్తున్నదని, అందులో భాగంగానే మంగళవారం పార్లమెంటులో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ చేసిన ప్రకటన యూనియన్ తవ్వకాలకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడంలేదని తెలియజేయడమే ఇందుకు నిదర్శనమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ అన్నారు. బుధవారం సీపీఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యురేనియం తవ్వకాలు జరిపి బడా కార్పొరేట్ శక్తులకు లాభా లు కట్టబెట్టి నల్లమల ప్రాంత ప్రజలను నాశనం చేయాలని బీజేపీ చూ స్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ చేస్తున్న కుట్రలపై రాష్ట్రంలో ఉండే అన్ని పార్టీలు ఏకతాటిపై కొచ్చి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. యురే నియం తవ్వకాలను ఎట్టి పరిస్థితులలో అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి జి అశోక్, నాయకులు కాశన్న, రామయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

పంటలకు మద్దతు ధర నిర్ణయించాలి

కోడేరు: అఖిల భారత కిసాన్ సభ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో నిర్వహించారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసులు రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరేంద్ర మోడీ ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తే చట్టాల రద్దుకై దేశంలోని దాదాపు 500 రైతు సంఘాలను ఏకం చేసి సంయుక్త కిసాన్ మోర్చాగా ఏర్పాటు చేసి రైతు చట్టాలను బీజేపీ ప్రభుత్వం వెనుకకు తీసుకోవడంలో అఖిల భారత కిసాన్ సభ ముఖ్య పాత్ర పోషించిందని, ప్రపంచ చరిత్రలో ఆ పోరాటం లిఖించదగ్గదని ఆయన అన్నారు. వ్యవసారంగాన్ని కాపాడుకోకపోతే భవిష్యలో భారత దేశంలో ఆకలి చావులు తీవ్రమవుతాయని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రైతు సంఘం మండలం కార్యదర్శి రమేష్, అధ్యక్షుడు పి. శివశంకర్, జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ మాలిక్, చంద్రమౌళి, రామస్వామి, బాలయ్య పాల్గొన్నారు.

మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాజీనామా చేయాలి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మచారి

మహబూబ్ నగర్: కల్తీకల్లు తాగి అమాయక ప్రజలు 40మంది దాకా అస్వస్థత గురై ఆస్పత్రి పాలైన సంఘటనకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ వెంటనే రాజీనామా చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వీర బ్రహ్మచారి డిమాండ్ చేశారు. బుధవారం వారు జిల్లా హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్న బాధితులను చూసి వారికి ఎలాంటి వైద్యం అందుతుందని ఆస్పత్రి సూపరింట్ండెంట్ రామ్ కిషన్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పత్రిక విలేక రులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కల్తీకల్లే లేదని చెప్తూన్నా మంత్రి శ్రీనివాస్ గౌడ్ తన సొంత నియోజకవర్గ పాలమూరు జిల్లా కేంద్రంలోని కల్తీకల్లుకు అడ్డాగా మారిందన్నారు. వారం రోజులుగా కల్తీకల్లు బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను మంత్రి పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కల్తీ కల్లు తాగి ఆరోగ్యాలు పాడుచేసుకుని అస్వస్థతకు గురై హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందిన కుటుంబాలను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివా స్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అంజయ్య, బీజేపీ జిల్లా కార్యాలయ ప్రముఖ సుబ్రహ్మణ్యం, పట్టణ అధ్యక్షుడు నారాయణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని చేన్నపురావుపల్లిలో బుధవారం స్థానిక సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి ఎంపీటీసీ రామచంద్రయ్య కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదవారికి, ముసలి వారికి, కంటిచూపు తక్కువ ఉన్నవారికి కంటివెలుగు కార్యక్రమం ఎంతో ఉపయో గపడుతుందని వారన్నారు. కంటివెలుగులో కంటిచపు తక్కువ ఉన్నవారికీ పరీక్షలు, ఉచితకంటి అద్దాలు, అవసరమైతే కంటి ఆపరేషన్ చేయిం చడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. పంచాయతీ కార్యదర్శి ప్రసన్న, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణ కళలను కాపాడుకుందాం..

వెల్దండ: గ్రామీణ కళలను, నాటకాలను ప్రోత్సహించి వాటిని కాపాడుకుం దామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కుప్పగండ్లలో ఎల్లమ్మ నాటకం ప్రదర్శిస్తున్న కళాకా రులకు రూ.30 వేల ఆర్థిక సహాయం ఫౌండేషన్ సభ్యులు బుదవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనకు అనాదిగా వస్తున్న మూలనపడ్డ సంప్రదాయాలను వెలికితీసి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. గ్రామీణ నాటకలలో మనం సమాజంలో ఎలా ఉండాలి ఎలా బ్రతకాలి అనే మన పూర్వీకులు పాటల రూపంలో, కథల రూపంలో మనకు అందించా రన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, కొండల్ యాదవ్, జగన్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం పారంభం

కందనూలు: రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ బస్టాప్ వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం నీటి శిబిరాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ హనుమంతు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వేసవి తాపాన్ని తట్టుకోవడానికి స్వ చ్ఛంద సంస్థలు ఏర్పాటుచేసిన చలివేంద్రంలో నీటి వసతిని ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ విజయకుమార్, లింగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, దొడ్ల ఇందూమతి, యశోద సురేఖ, స్వరూప, చంద్రకళ, మాధవి, లక్ష్మి, పద్మమ్మ, రెడ్డి సేవా సమితి సంఘ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అందరికీ ఆదర్శం అంబేద్కర్

- గ్రంథాలయ చైర్మన్ హన్మంత్ రావు



నవతెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి

అంబేద్కర్ మహనీయుడని ఆయన జీవితం స్ఫూర్తిదాయకమని ఆదర్శమని నాగర్ కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం. హన్మంత్ రావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో గ్రంథాలయ సమావేశపు హాలులో అంబేద్కర్‌జీవితంపై కవిసమ్మేళనం నిర్వహించారు. ఎదిరెపల్లి కాశన్న అధ్యక్షతన కవిసమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ.. సీఎం కేసీఆర్ ఏప్రిల్ 14న భారీవిగ్రహాన్ని ఆవిష్కరణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. అందంలోనే భాగంగా అంబేద్కర్ జీవితంపై కవిసమ్మేళనం నిర్వహిస్తున్నామన్నారు. స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సామాజిక న్యాయం ఆయన ఆశయాలని కొనియాడారు. హాజరైన కవులు అంబేద్కర్ పోరాటం త్యాగాలపై కవితాగానం చేశారు. కవితాగానం చేసిన కవులందరికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కళాకారులు డి.రాములు, కందికొండమోహన్, వనపట్ల సుబ్బయ్య, కల్వకోల్ మద్దిలేటి, అరుణ్ కుమార్, భరద్వాజ్ ఎజ్జుమల్లయ్య, ఇద్రీస్, దర్మకారి, గ్రంథాలయ సిబ్బంది అరుంధతి, ప్రవీణ్, అలివల, తాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు కళ్యాణ లక్ష్మీ పథకం వరం

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నవతెలంగాణ- రాజాపూర్

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఒక వరమని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని స్థానిక రైతు వేదిక ఆవరణలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా 56మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసి అనంతరం మాట్లాడుతూ.. ఆడపిల్లల్నికన్నతల్లిదండ్రుల ఆర్థిక కష్టాలను తీర్చడానికి సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ పథకానికి శ్రీకారం చుట్టి రాష్ట్రంలో గొప్పగా అమలు చేస్తున్నారని,పేదల అభ్యున్నతి కోసం వివిధ సంక్షేమ అభివృద్ధి పథకాలకు అమలు చేసి దేశంలో ఏ రాష్ట్రంలో లేని వి ధంగా బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నా రని అన్నారు. త్వరలో అర్హులందరికీ డబుల్‌బెడ్రూం ఇండ్లు పంపిణీ చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ సుశీలరమేష్‌నాయక్, జెడ్పీటీసీ మోహన్‌నాయక్, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు బచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ మైపాల్ రెడ్డి, రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నర్సింహులు, టీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీశైలంయాదవ్, కో-ఆప్షన్ మెంబర్ అల్తాఫ్, ఉపసర్పంచ్ అల్లె శ్రీను, యువత అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ -రాజాపూర్

బాలానగర్ మండలంలోని ఏడుగోట్ల తండా గ్రామపంచాయతీలో నూతన ఆలయాల నిర్మాణాలతో ప్రజలలో భక్తిభావం, శాంతి సామరస్యం నెలకొంటుందని, ప్రతి బంజారా తండాలలో శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్, మేరమ్మ యాడి ఆలయాల ఉండాలని సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు సభవట్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని ఎదుగోట్ల తండా గ్రామ పంచాయతీ మోదంపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, ఆలయ నిర్మాణానికి రూ. 21వేల రూపాయల విరాళాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పి.రాంజీనాయక్, మాజీ సర్పంచ్ హన్మనాయక్, శంకర్‌నాయక్, లక్షణ్‌నాయక్, రమేష్‌నాయక్, హతి, లక్ష్మణ, తల్ప్యా, భద్రి తదితరులు పాల్గొన్నారు.



కల్తీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

- సమావేశంలో మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

ప్రజల ఆరోగ్య సంరక్షణే తమ లక్ష్యమని మంత్రి డాక్టర్ వీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే వారిని ఎవరిని ఉపేక్షించబోమని, ఏది కల్తీ చేసినా వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యంతో ఆటలా డితే ఊరుకోమని అన్నారు. మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో కల్తీకల్లుతో ఇద్దరు చనిపోయారంటూ మీడియా ఛానళ్లలో వార్తలు వచ్చిన నేప థ్యంలో బుధవారం ఆయన ఆసుపత్రిని సందర్శించారు. చికిత్స పొందుతున్న పలువురు రోగులతో మాట్లాడారు.. వార్డులలో అనారోగ్యంతో చికిత్స పొం దుతున్న పలువురిని పరామర్శించారు. సూపరింటెండెంట్ ఛాంబర్‌లో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎఫ్ఎస్ఎల్ రిపోర్టు వచ్చిన తర్వాత మృతుల మరణాలకు కారణాలు తెలుస్తా యని మంత్రి తెలిపారు. ఎవరైనా కల్తీకల్లుతో చనిపోయారని తెలిస్తే అందుకు కారణమైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కఠిన చర్యలు తీసు కుంటామని మంత్రి వెల్లడించారు. చనిపోయిన ఇద్దరిలో ఒకరు ప్రమాదానికి గురయ్యారని, లివర్ పాడైపోవడం, వివిధ కారణాలతో చనిపోయారని, ఇంకొక వ్యక్తి అనాథ అని, అతడికి తరచూ ఫిట్స్ వచ్చేవని, శరీరంలో చాలా అవయ వాలు దెబ్బతిన్నందువలన చనిపోయారని తెలిపారు. ఇందుకు సంబంధించి ఎఫ్ఐఆర్‌తోపాటు, వారి బంధువుల రిపోర్టు ఉందని వెల్లడించారు. తమ ప్రభుత్వం నిక్కచ్చిగా పని చేస్తుందని, ప్రజల ఆరోగ్యంతో ఎవరైనా చెలగాటమా మడితే ఊరుకోబోమన్నారు. అస్సాం నుంచి లిక్కర్ వస్తుందని తమకు సమాచారం అందితే ఇక్కడి అధికారులు అక్కడికి వెళ్లి పట్టుకోవడం జరిగిందని తెలిపారు. అయిజలో కొందరు అక్రమార్కులు నకిలీ మద్యాన్ని తయారుచేసి కర్నూలుకు పంపిస్తుంటే అక్కడి అధికారులకు సమాచారం అందించి పట్టించామని గుర్తుచేశారు. ఒడిశాలోని అభయారణ్యంలో కల్తీ మద్యాన్ని తయారుచేసి తెలంగాణకు పంపించేందుకు సిద్ధం చేస్తుంటే దాడిచేసి పట్టుకున్నామని తెలిపారు. నకిలీ మద్యాన్ని గుడుంబాను కల్తీకలను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. మద్యం కల్తీ మాత్రమే కాకుండా ఆహార పదార్థాల కల్తీ విషయం లోనూ తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాల ను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. ఆయా టీవీ చానెళ్లలో వచ్చిన కథనాలపై ఆసుపత్రి సూపరిం టెండెంట్ పాటు, ఎక్సైజ్ సూపరింటిండెంట్ తో విచారణ చేయిస్తామని, ప్రజల ప్రాణాల పరిరక్షణలో భాగంగా కల్తీ కల్లు అన్నది లేకుండా చెట్లు పెంచడమే కాకుండా, నీర పాలసీని తీసుకొచ్చామన్నారు. కల్తీ కల్లుతో చని పోయినట్లు ఆధారాలు ఉంటే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. జిల్లాలో కల్తీ కల్లు వల్ల చనిపోతే మంత్రి స్పందించడం లేదని కొన్ని టీవీ ఛానళ్లలో రావడం అబద్ధమని, రిపోర్టులు వచ్చిన తర్వాత పకడ్బందీ చర్యలు చేపడతామన్నారు. అంతా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటు న్నామ ని, అనవసరంగా ప్రజలను అసత్యాలతో మభ్యపెట్టకూడదన్నారు. ఇప్పటివరకు 64 శాంపిల్స్‌ని పరీక్షలకు పంపడం జరిగిందని ఏ శాంపిల్లో కల్తీ వచ్చినా చర్య తీసుకుం టా మన్నారు. జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్, వైద్యులు డాక్టర్ జీవన్, డాక్టర్ సిరాజుద్దీన్, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ కేసి నర్సింహులు, డీఎస్పీ మహేష్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

అపరమేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి మాకినేని

- మాకినేని బసవ పున్నయ్య వర్ధంతి సభలో వక్తలు



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

అపరమేధావి, బహుముఖ ప్రజ్ఞాశాలి జీవిత కాలం కమ్యూనిస్టుగా ఉండి ప్రజలకోసం మాకినేని బసవపున్నయ్య పనిచేశారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ. రాములు, రాష్ట్ర నాయకులు కిల్లెగోపాల్, సీనియర్ కమ్యూనిస్టు నాయకులు ఆర్. రాంరెడ్డి అన్నారు. పార్టీ డాక్యుమెంట్లు, తీర్మానాల వంటి అతిముఖ్యమైన విషయాలలో మాకినేని పాత్ర అనిర్వచనీయమన్నారు. 1964లో పార్టీ విడిపోయిన సందర్భంగా సీపీఎం కార్యదర్శిగా ఉండాలని తెలంగాణ సాయుధపోరాట యోధుడు సందరయ్యను కోరగా తనకు తోడుగా బసవ పున్నయ్య ఉండాలనే చెప్పాడంటే ఆయన పాత్ర ఎంత ముఖ్యమైనదో మనకు తెలుస్తోందన్నారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ.. ఈ దేశాన్ని అన్వయించడంలో బసవపున్నయ్య, సుందరయ్య లాంటి వ్యక్తులు కీలకపాత్ర పోషించారని ఆయన గుర్తుచేశారు. పాలకులు వర్గాలు మార్క్సిజాన్ని ఎప్పటికీ అంగీకరించవని ప్రజా ఉద్యమాల ద్వారానే సమాజంలో సమస్యలు పరిష్కా రమవుతాయని తెలిపారు. మేధావులు ఈ సమాజాన్ని వివిధ రకాలుగా విశ్లేషిస్తున్నారు. శత్రువులు ఎవరో మిత్రులు ఎవరో గుర్తించని పరిస్థితి ఉందన్నారు. లౌకి తతత్వాన్ని మంటగలిపే విధంగా బీజేపీ అధ్యక్షులు మాట్లాడుతున్నారని అన్నారు. సీనియర్ కమ్యూనిస్ట్ నాయకులు ఆర్ రాంరెడ్డి మాట్లాడుతూ.. చదువులేని వారు నాడు పార్టీలో సిద్ధాంత కర్తలు ఉద్యమ కారులుగా ఎదిగిన విషయం ఆ యన గుర్తు చేశారు. ఉన్నత చదువులు చదివి గొప్ప ఉపన్యాసకులుగా, ధైర్య శీలిగా సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన గొప్ప మేధావి బసవపున్నయ్య అని గుర్తుచేశారు. తెలంగాణ సాయుదపోరాట కా లంలో 10 లక్షల ఎకరాల సాగు భూ మిని పేదలకు పంచిపెట్టారని గుర్తు చేశారు. ఉద్యమ కారులుగా మనం ప్రజలను చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముందుగా బసవ పున్నయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి చంద్రకాంత్, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి, ప్రశాంత్, కార్తీక్, పాల్గొన్నారు.

రిజ్వేషన్ల అమలుకు ప్రత్యేక చట్టం చేయాలి

- ఎన్‌టీఆర్‌డీ రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

వికలాంగుల పెన్షన్ పెంపు ఉచిత విద్యుత్ ప్రయాణ సౌకర్యం కల్పించాలని, నామినేటెడ్ పదవులలో వికలాంగులకు రిజర్వేషన్స్ అమలు చేయడానికి ప్రత్యేక చట్టం చేయాలని ఎన్పీఆర్ డి రాష్ట్ర కార్యదర్శి ఏం అడివయ్య డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా ముఖ్యకార్యకర్తల సమావేశం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు టి మధుబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల జనాభా లెక్కలు సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 10.48 లక్షలు,7 రకాల వైకల్యాలు ప్రకారం అని ప్రభుత్వం గతంలో ప్రకటించిందన్నారు. ప్రస్తుతం చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలు ఉన్నాయని అన్నారు. ఈ మధ్య కాలంలో రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మంది(ఒక్కటి కంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు) వికలాంగులు ఉన్నారని పేర్కొన్నారు. అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో వికలాంగుల జనాభా శాతం 12.02.దేశ సగటు కంటే తెలంగాణలో ఎక్కువ మంది వికలాంగులు ఉన్నారు. ఇప్పటికీ అయిన రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరవాలి. వికలాంగుల జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాలలో వాటా 12.02 శాతానికి పెంచాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వికలాంగుల డిమాండ్ల చుట్టూ రాజకీయ పార్టీలు తిరిగే విధంగా బలమైన ఉద్యమం తెలంగాణ రాష్ట్రంలో రావాల్సిన అవసరం ఉందన్నారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా మన హక్కులు, సంక్షేమ పథకాలు, విద్యా ఉద్యోగాల్లో రిజర్వేష అమలు కోసం పోరాడాలన్నారు. హక్కుల సాధన కోసం వికలాంగులు ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి మధుబాబు మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో వికలాంగుల సమస్యలు పరిష్కారం చేయడం లేదని అన్నారు. అధికారులు ఇష్ట రాజ్యాంగ వ్యవహ రిస్తున్నా రన్నారు. సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమం చేస్తామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రభు స్వామి, శ్యామ్ సుందర్‌రెడ్డి, జిల్లా నాయకులు మోగులయ్య, మంగమ్మ, చిట్టి పాల్గొన్నారు.



నవతెలంగాణ వనపర్తి
2 గురువారం 13 ఏప్రిల్ 2023

కేసును ఛేదించిన పోలీసులకు నగదు పురస్కారం



వనపర్తి రూరల్ : 24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసు అధికారులకు ఎస్పీ రక్షిత కే మూర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం వారిని అభినందించి నగదు పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి జిల్లా పరిధిలోని జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన గాడుదుల బాలయ్య(72)ను మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు ఆయనను కిడ్నాప్ చేసి అతని వద్ద నుంచి రూ. 5000 నగదు, 17 తులాల వెండి కడెం, ఒక ఫోన్ దొంగిలించారు .బుధవారం సాంకేతిక ఆధారాల ద్వారా చల్మారెడ్డి ఆసుపత్రి ముందు చిన్నచింతకుంట గ్రామానికి చెందిన రాయగిరి గణేష్ (40) వనపర్తి మండల పరిధిలోని కడుకుంట్ల గ్రామానికి చెందిన అదేం మహేష్(34)పట్టుకొని విచారించగా నేరని అంగీకరించారు. ఈ కేసును తక్కువ సమయంలో చేదించినందుకు ఎస్పీ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి టౌన్ ఎస్ఐ యుగంధర్ రెడ్డి, వనపర్తి టౌన్ ఎస్ఐ 2 కే రాము, పోలీస్ కానిస్టేబుల్ మహేశ్వర్, నరేష్ ,అశోక్, నాగరాజు ,నిరంజన్‌లకు నగదు పురస్కారాన్ని అందజేశారు.

16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కొత్తకోట : ఈ నెల 16న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలు అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కొత్తకోట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి బుధవారం ఒక ప్రకటనలో కోరారు. 16న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు అదేవిధంగా మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు 7,8, 9, 10 తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఆరోతరగతి విద్యార్థులు ఈ సదా అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. మండలంలోని అమడాబకుల మోడల్ స్కూల్ పాఠశాలలో నాణ్యతమైన విద్యతో పాటు బాలికల ఇంటర్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించనున్నట్లు పేర్కొన్నారు.

జెండావిష్కరణ



వనపర్తి రూరల్ : రాజనగరం ఉదయగిరిలో అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భవించి 88 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా జిల్లా రైతు సంఘం కార్యదర్శి పరమేశ్వర చారి ఆధ్వర్యంలో బుధవారం జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్యానికి పూర్వం 1936 లోనే ఏ.ఐ.కె.ఎస్. ఏర్పడిందని తెలంగాణ సాయుధ పోరాటం చేసిన ఘనత దీనికి దక్కుతుందని అన్నారు. ఆనాటి నుంచి ఈ రోజు వరకు రైతు సమస్యలపై తీవ్రమైన పోరాటాలు చేస్తూ రైతులకు సబ్సిడీ పరికరాలు రైతులకు సబ్సిడీ రుణాలకు పోరాడిన చరిత్ర ఉందని ఇటీవల కేంద్ర ప్రభుత్వం రైతులకు నష్టం కలిగించే మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకొచ్చిందని అన్నారు. కంపెనీ వ్యవసాయం, రైతులు వాడే కరెంటుకు మీటర్లు బిగించడం, రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర రైతులకు నష్టం కలిగించే ఈ మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకోవాలని ఢిల్లీలో 14 రోజులపాటు ఎండకు వానకు చలికి ధర్నాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈనెల 5న రామ్ లీలా మైదానంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపడం జరిగిందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని,పండించిన ప్రతి పంటకు మద్దతు ధర అమలు చేయాలని, స్వామినాథన్ కమిటీ సిఫారసులో భాగంగా మద్దతు ధరతో పాటు 50శాతం అదనంగా రైతుకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు వాడే కరెంటు మోటార్లకు మీటర్లు పెట్టే ఆలోచన వెనక్కి తీసుకోవాలన్నారు. కంపెనీ వ్యవసాయం రైతులకు నష్టం కలిగించేది దాని వెనక్కి తీసుకోవాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కారమయ్యేవరకు అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా పోరాటం చేస్తుందని చేర్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు అంజి ,మన్యం, కాజా, భాష, మహిళా రైతులు సాలమ్మ, నాగమ్మ ,అలివేల ,కొండమ్మ పాల్గొన్నారు.

వరి పంటల పరిశీలన

వీపనగండ్ల : మండలంలోని గోపాల్ దిన్నె గ్రామంలో వరి పంటలను బుధవారం మండల వ్యవసాయాధికారి డాకేశ్వర్ గౌడ్ పరిశీలించారు. వరిలో కాండం తోలు గు, కాండం కుళ్ళ, మెడ విరుపు తెగులు సోకయాన్ని వీటి నివారణకు ఎక్సా కొనజల్ 5ఇసి టు ఎమ్ ఎల్ లెటర్ కు, టేబుల్ కొనజల్1 ఎమ్మెల్ లీటర్ నీటికి, కాండం తొలుగు నివారణకు కార్టఫ్ హైడ్రోక్లోరైడ్ 5 గ్రామ్స్, మెడ విరుపు ఐసో తిలిన్ 300 మందులు పిచికారి చేసి నివారి ంచుకోవచ్చని సూచించారు. సకాలంలో సస్యరక్షణ చర్యలు చేపడితే వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

కూలీలకు నీడ సౌకర్యం కల్పించాలి



వనపర్తి రూరల్ : వనపర్తి మండలంలోని చిట్యాల గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు నీడ సౌకర్యం కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు కోరారు.బుధవారం ఉపాధి పనులు చేస్తున్న ఉపాధి కూలీల దగ్గరికి వెళ్లి.. అక్కడ ఎర్రటి ఎండలకు పని చేస్తున్న వారి కష్టాలను చూశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రటి ఎండలకు మీ ప్రాణాలను కాపాడుకుంటారా లేకుంటే ఈ ఎండలకు మీ ప్రాణాలను సమర్పించుకుంటున్నారా.. అని ఆయన వారిని ప్రశ్నించారు. నేడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నడుపుతున్న ఈ పనులను కొలతల పేరుతో తనిఖీలు చేస్తున్న ఈ జీఎస్ అధికారులకు ఈ ఎండ కనిపించదా అని ప్రశ్నించారు. తాగడానికి కూడా మంచినీటి వసతి కల్పించలేదని,అత్యవసర పరిస్థితికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు కూడా అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని దానికి ఇప్పుడు ఉన్నటువంటి కూలి రూ.272ల నుంచి 600 రూపాయలకు పెంచాలని డిమాండ్ చేశారు. పని చేసిన నాలుగు వారాలకి కూలి డబ్బులు తక్షణమే చెల్లించాలని అన్నారు. పనిచేసే చోట టెంట్ లను ఏర్పాటు చేయాలని, మంచినీటి వసతి కల్పించాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని ప్రతి జాబ్ కార్డుకు 100 నుంచి 200 రోజులకు పని దినాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకపోతే కూలీలతో కలిసి వనపర్తి జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా చేయనున్నట్లు హెచ్చరించారు.

'ఆధార్ కేంద్రం పునరుద్ధరించాలి'



ఆత్మకూరు : అమరచింతలో ఆధార్ సెంటర్‌ను పునరుద్ధరించాలని కోరుతూ వివిధ కార్మిక సంఘ నాయకులు తాహసీల్దార్‌కు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ పట్టణంలో ఆధార్ కేంద్రం లేకపోవడంతో ఆరు నెలల నుంచి ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు బయోమెట్రిక్ ,మొబైల్ నెంబర్ మార్పు ,చిరునామా మార్పు, కొత్తగా ఆధార్ తదితర వాటిని చేసుకోవడానికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ కేంద్రాన్ని వెంబడి పునరుద్ధరించాలని కోరారు. అదనపు కేంద్రం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ , కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ ఈ శ్యాంసుందర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు అరుణ్ కుమార్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్యులకు ఆపన్న హస్తం



వనపర్తి రూరల్ : మతిస్థిమితం లేకుండా రోడ్లపై తిరుగుతున్న వృద్ధులు , దివ్యాంగులకు వనపర్తి పరిధిలోని చేయూత ఆశ్రమంలో రోజు మధ్యాహ్నం, సాయంత్రం భోజనం పెడుతున్నట్లు చేయూత ఆశ్రమ నిర్వాహ కులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బుధవారం సీఐటీ యూ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణతో కలిసి వృద్ధులకు భోజనం పెట్టారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ ఆకలితో అలమటిస్తున్న అన్నార్తులకు అన్నం పెట్టి వారి కడుపులు నింపుతున్న ఆశ్రమ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం మానవ ధర్మం అని పేర్కొన్నారు. ఇతరులకు సేవ చేసే గుణం కలిగి ఉండాలని అన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం..
మనువాదాన్ని మట్టుబెడదాం

- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు
- కేవీపీఎస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



కొత్తకోట :రాజ్యాంగాన్ని కాపాడుదాం.. మనువాదాన్ని మట్టుబెడదామని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు అన్నారు. బుధవారం మహనీయుల జయం తుల మాసం సందర్భంగా వారి ఆశయాల ప్రచారంకై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో మదనపూర్, కొత్తకోట మండలాలలో పూలే,అంబేద్కర్ సందేశ్ బైక్ యాత్రను ప్రారంభించారు.ఈ సందేశ్ యాత్ర మండ లం లోని అన్ని గ్రామాలలో కొనసాగింది. ఈ సందర్భంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ క మిటీ సభ్యులు మిషేక్ మాట్లాడుతూ ఈ దేశంలో అంటరాని తనం,కులవ్యవస్థ, ఉండకూడదని ఆర్థిక సమానత్వం ఉండాలని ఆకాంక్షించారు. కులవివక్ష రూపు మాప డానికి మహనీయులు జగ్జీవన్ రామ్, జ్యోతబా పూలే, అంబేద్కర్ పోరాటాలు చేశారన్నారు.స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకూ ఆ మహనీయులు కలలు కన్నా సమసమాజం నెరవేరకపోగా అసమానతలు, కులవివక్ష అణిచివేత దాడులు పెరుగుతు న్నాయన్నారు. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని దెబ్బతిస్తూ రాజ్యాంగంలో ఉన్న హక్కులన్నీ హరించి వేసి రాజ్యాంగాన్ని మార్చాలని మనువాద శక్తులు కుట్ర చేస్తున్నారన్నారు. స్వేచ్ఛ, సమానత్వం , సౌభాగ్యతం గల సమాజం కొరకు కల లు కన్నా అంబేద్కర్ ఆశయాల కొనసాగింపుగా రాజ్యాం గాన్ని రక్షించుకోవాలని అన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటు రంగానికి దారదత్తం చేస్తూ దళిత, బడుగు బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగాలను ఉపాధిని దూరం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. రిజర్వేషన్లను అమ లు చేయకుండా అగ్రవర్ణాలకు మాత్రం జనాభాకు ఎక్కు వగా రిజర్వేషన్లు కేటాయించి అత్యధికంగా ఉన్న జనాభాకు రిజర్వేషన్ ఫలాలు లేకుండా చేస్తున్నారన్నారు. మహ నీయుల ఆశయాలు సాధించాలంటే రాజ్యాంగాన్ని, ప్రభుత్వ రంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవాలన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా బుధవారం ఈ నెల 13న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే రక్తదాన సేవా కార్యక్రమంలో కేవీ పీఎస్ నాయకులు, కార్యకర్తలు, సామాజిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేష్,నాయకులు రంగన్న, చెన్నయ్య, దావీద్, మొ గులన్న, మణివర్ధన్, మాసన్న, భీమేష్, హమాలీ సంఘం అధ్యక్షులు నాగరాజు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం సాక్షిగా.. భగ్గుమన్న విభేదాలు

- స్థానిక ప్రజాప్రతినిధులు జెడ్పీటీసీ, ఎంపీపీ వైస్ ఎంపీపీలు డుమ్మా
- ప్రోటోకాల్ పాటించడం లేదని ఎమ్మెల్యే అబ్రహంపై మంద జగన్నాథం, చైర్మన్ సరిత ఫైర్



ఇటిక్యాల : బీఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలలో అంతర్గత విభేదాలను, కలిసి పరిష్కరించుకోవాలనే దృక్పథంతో ఏర్పాటు చేస్తున్న ఆత్మీయ సమావేశంలో సొంత పార్టీ నాయకుల మధ్య వర్గ విభేదాలు భయటపడడం కోసమే ఏర్పాటు చేసినట్లుగా వేదికగా మారిన సంఘటన బుధవారం కొండేరు గ్రామంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో చోటుచేసుకుంది. ఈ ఆత్మీయ సమ్మేళనంకు ముఖ్య ఆహ్వానితులుగా జిల్లా పరిషత్ చైర్మన్ సరిత, బీఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో అధికార ప్రతినిధి డాక్టర్ మంద జగన్నాథంలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తీరుపై ఆయన మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం ఆదాని, అంబానీలకు కట్టి పెట్టడం కోసమే పరిశ్రమలను, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన వచ్చేది తమ పార్టీ అని అన్నారు. ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ అవుతారని, ఆయనకు మనమంతా సహకారాలు అందించి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరవేయలని అన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేవని, అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని అని అన్నారు. అనేకమంది రాజకీయ నాయకులు వచ్చి చెప్పే కల్లిబిల్లి మాటలకు ప్రజలు మోసపోవద్దని అని అన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ సరిత మాట్లాడుతూ తమకు పేరుకు మాత్రమే క్యాబినెట్ హోదా ఉన్నట్లు, ఎదురుగా మాత్రమే సంబోధిస్తున్నారు తప్ప, సామాజిక మాధ్యమాలలో తమకు ఆహ్వానం ఎక్కడుందని, పద్ధతి మార్చుకోకుంటే సమావేశలకు హాజరై ప్రసక్తి లేదని కరాకండిగా చెబుతున్నాను అని, ఎంతటి వారైనా సరే,ఎవరికైనా సరే, ముక్కు చుట్టుగా ఉన్నది ఉన్నట్లు చెప్పడమే తన నై జమని జిల్లా పరిషత్ చెర్‌పర్సన్ సరిత ఎమ్మెల్యే అబ్రహంపై మండిపడ్డారు. అనంతరం బీఆర్ఎస్ ఢిల్లీలో అధికార ప్రతినిధి మంద జగన్నాథం మాట్లాడుతూ పార్టీ అంటే తాను ఒక్కడినే ఉన్నట్లు ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని, ఆయనకు ప్రోటోకాల్ తెలియడం లేదా కనీసం తన పేరు జెడ్పీ చైర్ పర్సన్ సరిత పేరు లేకపోవడం ఏమిటని మండిపడ్డారు. తనను కేటీఆర్ పంపిస్తేనె అల్లంపూర్ ఆత్మీయ సమావేశాలకు హాజరైన తప్ప, తమకు ఎమ్మెల్యే అబ్రహం మధ్యల విభేదాలు ఉన్నట్లు కేటీఆర్‌కే చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఆయన వ్యవహారశైలీ ఒంటెద్దు పోకడ కారణంగా స్థానిక జెడ్పీటీసీ, ఎంపీపీ, వైస్ ఎంపీపీ నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలకు రావడం లేదన్నారు. ఎమ్మెల్యే అబ్రహం ఆత్మ విమర్శ చేసుకోవాలి అన్నారు. గత కొంతకాలం నుంచి నియోజవర్గంలో ఏం జరుగుతుందో అన్నట్లు నీవూరు కప్పిన నిప్పులాగా కార్యకర్తలను అయోమయం గురిచేస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మేళనం సాక్షిగా అల్లంపూర్ శాసనసభ్యులు డాక్టర్ వీ.ఎం అబ్రహం పై మండిపడ్డారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో సీపీఎం జిల్లా నాయకులు ఆంజ నేయులు, అలంపూర్ మజీ ఇంచార్జ్ మంద శ్రీనాథ్, వడ్డేపల్లి జెడ్పీటీసీ రాజు, సర్పంచ్ వీరన్న, మండల బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, ధర్మారం సర్పంచ్ మధు నాయుడు, దువాచపల్లి సర్పంచ్ మల్లన్న, ప్రాథమిక వ్యవసాయ శాఖ సభ్యుల గిడారెడ్డి, సంకాపురం రాముడు, వీరాపురం నాగేష్ నాయుడు, పెద్ద ఎత్తున బీ ఆర్ ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన ఉండాలి

- జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి



వనపర్తి రూరల్ : సీపీఆర్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సీపీఆర్ శిక్షణ ఇస్తుందని జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. బుధవారం ఉద యం వనపర్తి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డా క్టర్ నదియా, సాదత్ వసతి గృహ సంక్షేమ అధికా రులు, సిబ్బందికి సీపీఆర్ పై ఒకరోజు శిక్షణ ఇచ్చా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సహాయ బీసీ అభివృద్ధి అధికారి బీరం సుబ్బారెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం జీవన విధానంలో అనేక మా ర్పులు చోటు చేసుకోవడంతో వయసుతో సంబం ధం లేకుండా గుండె సమస్యలతో ఉన్నట్లుండి కుప్పకూ లుతున్నారని అన్నారు. ఇలాంటి సమ య ంలో వారిని కాపాడేందుకు సిపిఆర్ ఎంతో ప్రయోజ నకరంగా ఉంటుందన్నారు ఈ పద్ధతిని అను సరించి గుండె లయను సాధారణ స్థాయికి తెచ్చే అవకాశం ఉందని అన్నారు ప్రాథమిక వైద్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అత్యవసర పరిస్థితిలో సిపిఆర్ పద్ధతితో ప్రాణాలు కాపాడొచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు ఎస్.ఆంజనేయులు, బీ జీ అమృత సాగర్, కే మాధవి, ఎం జీవిత, కే కురుమూర్తి, ఎస్ రమేష్ గౌడ్ oooooo పాల్గొన్నారు.

జోరుగా.. కంటివెలుగు

కొత్తకోట : కొత్తకోట మున్సిపాలిటీతో పాటు వివిధ గ్రామాలలో కంటి వెలుగు కార్యక్రమం జోరుగా కొనసాగుతుంది. కానాయపల్లి గ్రామంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున కంటి వెలుగు కార్యక్రమానికి హాజరై కంటి పరీక్షలు చేయించుకుంటున్నారు. కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి వెంటనే కంటి అద్దాలను పంపిణీ చేస్తున్నారు. కంటి ఆపరేషన్ కావాల్సిన వారి వివరాలు నమోదు చేసుకొని కంటి ఆపరేషన్ కు అవసరమైన చర్యలు తీసుకుంటున్నారు. కంటి పరీక్షలు నిర్వహించి ఎటువంటి ఇబ్బందులు లేని వారికి మెరుగైన చూపు కొరకు మాత్రలు అందజేస్తున్నారు. గ్రామ ఆశకార్యకర్తలు, అంగన్ వాడీ టీచర్లు దగ్గరుండి గ్రామస్తులకు కంటి పరీక్షలు చేయిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంటివెలుగు వైద్యులు, సిబ్బంది, గ్రామ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సేవలు మరువలేనివి : సర్పంచ్

పానగల్ : కార్మికులసేవలు మరువలేనివి అని సర్పంచ్ శాంతమ్మ , గ్రామ కార్యదర్శి నర్మదాలు అన్నారు. బుధవారం పానగల్ మండలం తెల్ల రాళ్లపల్లి తండాలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు ఐదుగురికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో నిత్యం గ్రా మాన్ని శుభ్రంచేయడంలో కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు. కోవిడ్ సమ యంలో కార్మికులు ఎంతో సేవలు అందించారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.24 వేలు చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజనసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ఉపాధి హామీ పనులపై సర్పంచ్ శాంతమ్మ కార్యదర్శి నర్మదా పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతమ్మ మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు పొందుపరిచిన అంశాన్ని అమలు చేసి ప్రభుత్వం కేటాయించిన కూలిని అమలు చేయాలని,కూలీలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేఎల్ కాలువ మరమ్మతు లు చేయడానికి కూలీలకు పనులు చేయించకపోవడంతో చాలా కాలం నుంచి ఇబ్బంది పడుతున్న రైతులకు ఉపాధి కూలీలు కాలువను పారిశుద్యం చేయడంతో ఉపాధి కూలీలకు ప్రభు త్వానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరి జన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్యానాయక్, ఫీల్డ్‌అసిస్టెంట్ సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా



ఆత్మకూరు : పెండింగ్‌లో ఉన్న ఈపీఎఫ్ డబ్బులను జమ చేయాలని, ఈఎస్ఐ కార్డు అమలు చేయాలని, కార్మికులకు ఐడీ కార్డు మున్సిపల్ వారు అందజేయాలని పట్టణకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అరుణ్ కుమార్ అధ్యక్షతన మంగళవారం ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీలోనీ 2,3,7 వార్డులలో ఇప్పటికీ ప్రారంభం గాని సీసీరోడ్ల పనులు , ఐదో వార్డులు మరచిన కల్వర్టు నిర్మాణం, పెండింగ్లో ఉన్న మున్సిపల్ కార్మికుల వేరియస్ (జీతాలు) 01బి 07బి 2021 నుంచి 01.04.2022 వరకు మొత్తం తొమ్మిది నెలల పెండింగ్లో ఉన్న పీఆర్సీ డ బ్బులు చెల్లించాలన్నారు. ఒక్కొనెల చొప్పున రూ.3600 ఇవ్వాలన్నారు. ఒక్కొ కార్మికుడికి రూ.32, 400లు రావాల్సి ఉందని పేర్కొన్నారు. ధ ర్నాకు మద్దతు తెలిపిన వార్డు కౌన్సిలర్, సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్యామ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రకాశం, కిసాన్ సెల్ మండల అ ధ్యక్షుడు లక్ష్మీకాంత్ రెడ్డి,హనుమంతు నాయక్, కృష్ణ నాయక్ ,లింగ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోట పరిశీలన



కొత్తకోట : మండల కేంద్రంలో వేముల హరీష్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ ఫామ్ తోటను బుధవారం ఉద్యానవన శాఖ అధికారులు పరిశీ లించారు. అనంతరం రైతులకు తోటల పెంపకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సురేష్ పాల్గొని రైతులకు డ్రిప్ ద్వారా మొక్కలకు ఎరువులు ఏ విధంగా పంపించాలా అనే విషయంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సతీష్, నరేందర్ రెడ్డి, రైతులు రామచంద్రారెడ్డి ,శ్యాంసుందర్ రెడ్డి, రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

పురపాలికలో పారిశుద్ధ్య పనులు



పెబ్బేరు : పెబ్బేరు పట్టణ పరిధిలోని ఒకటో వార్డ్ అంబేద్కర్ నగర్ లో పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ తెలిపారు.బుధవారం పట్టణ పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహి ంచారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వార్డులో తిరుగుతూ మురికికాల్వలను శు భ్రం చేయించడం, రహదారులను శుభ్రం చేయడం వంటి పలు పారిశుద్ధ్య పనులు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కర్రెస్వామి, మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు, కౌన్సిలర్లు పార్వతి మహేందర్ గౌడ్, అశ్విని సత్యనారాయణ,రమేష్ నాయుడు, మేనేజర్ గణేష్ బాబు,జూనియర్ అసి స్టెంట్ రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం..



ఆత్మకూరు : పట్టణ కేంద్రంలోని టీసీ కాలనీ ఆరో వార్డు కి చెందిన బూడిద అంజమ్మ బుధవారం మృతి చెందింది. ఈ విషయం తెలుస ుకున్న మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు బాధిత కుటుంబాన్ని సంద ర్శించి కుటుంబానికి ప్రగాఢ సంతా పం తెలిపారు. అంత్యక్రి యల నిమిత్తం ఐదు వేల ఆర్థికస హాయం అందజేశారు. పట్టణ ప్రజలు శ్రీనివాసులును అభిన ందించారు.

కల్వకుర్తిలో వరుస కేబుల్ దొంగతనాలు

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి పట్టణ సమీపంలోని కల్వకుర్తి ఎత్తిపోతల ప్రధాన కాల్వ వెంట ఉన్న పంపు చెట్లకు సంబంధించి సర్వీస్ వైరును దొంగతనాలకు పాల్పడుతూ పబ్బం కడుతున్నారు. గత ఆరు నెలలుగా దాదాపు 20మంది రైతులకు సంబంధించిన సర్వీస్ వైరు దొంగిలిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం సర్వీస్ వేరు దొంగిలిస్తుండగా పట్టణానికి చెందిన చింతమొని శివకుమార్ అనే రైతు దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. దీంతో పట్టణానికి చెందిన దాదాపు 20 మంది రైతులు సైతం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రైతు శివ కుమార్ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు స్థానిక ఎస్సై రమేష్‌యాదవ్ తెలిపారు.

అంగన్వాడీ ఆయా కుటుంబాన్ని ఆదుకోవాలని వినతి

నవతెలంగాణ -కల్వకుర్తి టౌన్

పట్టణంలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన అంగన్వాడీ ఆయా చెన్నమ్మ బుధవారం అనారోగ్యంతో మృతిచెందిందని, ఆమె కుటుంబాన్ని అన్నివిధాల ఆదుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు స్థానిక సీడీపీవోకు వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నాయకురాలు జయమ్మ, తదితరులు వినతిపత్రం అందజేశారు. గత 15సంవత్సరాలుగా అంగన్వాడీ సెంటర్లో ఆయగా పనిచేస్తుందని వారు తెలిపారు. కుటుంబానికి ఆర్థికసహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకురాలు గున్నమ్మ, జయప్రద తదితరులు పాల్గొన్నారు.



డీజిల్ కుంభకోణంపై విచారణ జరిపించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్



నవ తెలంగాణ -కందనూలు

నాగర్‌కర్నూల్ మున్సిపల్‌లో జరుగుతున్న డీజిల్ కుంభకోణంపై ఏసీబీతో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. మున్సిపాలిటీలో నెలకు కేవలం డీజిల్‌కు మాత్రమే ఎనిమిది లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నట్టు అధికారులు తెలియజేయడం డిజిల్‌లో ఎంత అవినీతి జరుగుతుందో అర్థమవుతుందన్నారు. మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు తమ సొంత అవసరాలకు మున్సిపాలిటీ ద్వారానే డిజిల్‌ను ఉపయోగించుకుంటున్నారని తెలుస్తుందన్నారు. ప్రజలపై విపరీతమైన భారాలను మోపుతూ పన్నులు ముక్కు పిండి వసూలు చేస్తూ తమ సొంత జల్సాలకు మున్సిపాలిటీ డబ్బులను డిజిల్ రూపంలో అవినీతికి పాల్పడడం ఈ పట్టణ ప్రజలను మోసం చేయడం తప్ప మరొకటి కాదని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అశోక్, నాయకులు రామయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సమ్మేళనాలు కాదు.. ఆత్మ ప్రబోధ సభలు పెట్టుకోండి !

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ -కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్నందున బీఆర్ఎస్ నాయకులు మరోసారి ప్రజలను మభ్య పెట్టేందుకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. సమ్మేళనాలు కాదు ఆత్మ ప్రబోధ సభలు పెట్టుకోవాలని ఆయన సూచించారు. బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతాడని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రశ్నపత్రాల లీకేజీతో నిరుద్యోగ యువత భవిష్యత్ అంధకారం చేశారన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యువజన విభాగం తాలూకా అధ్యక్షుడు అనిల్ గౌడ్, నాయకులు గోపాల్, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

అధికారుల పనితీరుపై ఆగ్రహం

- సర్పంచులు, ఎంపీటీసీలు

పెద్దకొత్తపల్లి : ప్రభుత్వం రైతుల కోసం ఉచిత మినుములను సరఫరా చేయగా వ్యవసాయ అధికారి రమేష్ నాయక్, ఏఈవో నిర్లక్ష్యంతో అందాల్సిన రైతులకు అందకుండా పట్టాయని, అలాగే తా సిల్దార్ శ్రీనివాసులు నిర్లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి చెక్కులు ధరణిలో అక్రమ పేర్లు పాసుబుక్కులు వస్తున్నాయని పలు సార్లు తెలిపిన నిర్లక్ష్యం వహిస్తున్నాడని గంట్రావుపల్లి సర్పంచ్ చిన్నయ్య, దేవుని తిరుమలాపూర్ సర్పంచ్ సత్యం సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ యాదవ్‌లు ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వీటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారులు బిక్క మొఖం వేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం రైతుల కోసం ఉచితంగా మినుములను సరఫరా చేయగా వాటిని సర్పంచులకు గాని, ఎంపీటీసీలకు గాని సమాచారం ఇవ్వకుండా వ్యవసాయ అధికారి రమేష్ నాయక్, ఏఈవోల ఎవరికి ఇచ్చారు. ఎంతమంది రైతులకు ఇచ్చారో తెలపాలని సాతాపూర్‌లో మినుములు పంచినా దాఖలాలు లేవని ఎంపీటీసీ వెంకటస్వామి సభ దృష్టికి తెచ్చారు. గంట్రావుపల్లి సర్పంచ్ చిన్నయ్య పెద్దకొత్తపల్లి సర్పంచ్ ఆదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి పలు గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తూ వ్యవసాయ అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అదేవిధంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ధరణిలో పలు అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని, గత మండల సమావేశంలో తహసిల్దార్ శ్రీనివాసులు దృష్టికి తెచ్చిన నేటికీ అవి పరిష్కారం చేయలేదని, జీఎల్ఆర్ కింద తాసిల్దారుకు సంబంధం లేకుండా పాసుబుక్కులు వస్తున్నాయని సర్పంచ్ చిన్నయ్య సూటిగా తాసిల్దార్ శ్రీనివాసులు అడిగారు. తాసిల్దార్ ప్రమేయం లేకుండా సంతకాలు లేకుండా పాసుబుక్కులు ఎలా వస్తాయని, గతంలో విషయాన్ని తెలిపిన నిమ్మకు నీరుఎత్తినట్లుగా తాసిల్దార్ కార్యాలయం పని చేస్తుందని సర్పంచులు ఎంపీ టీసీలు దుయ్యబట్టారు. పెద్దకొత్తపల్లి మండల కేంద్రంలో మహిళా సమైక్య భవనం అసంపూర్తిగా వదిలేశారని కిటికీలు, బండలు ,కలరు, టాయిలెట్ రూములు లేవని మహిళా సమాఖ్య భవనంలో జరిగే మీటింగ్లలో మహిళలు పలు ఇబ్బందులు గురవుతున్నారని వాటిని వెంటనే పూర్తిచేయాలని సర్పంచ్ అదేర్ల వెంకటేశ్వర్ రెడ్డి సబదృష్టికి తేగా జెడ్పీటీసీ పండు నుంచి రూ. 5 లక్షలు మంజూరు చేస్తానని జెడ్పీటీసీ మేకల గౌరమ్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయకులు హామీఇచ్చారు. ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్, తాసిల్దార్ శ్రీనివా సులు, ఎంపీడీవో కృష్ణయ్య పెద్దకొత్తపల్లి సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, కొత్తపేట సింగల్ విండో అధ్యక్షుడు కట్ట రాజేందర్ గౌడ్, సర్పం చులు రాధా బాలస్వామి, శ్రీనివాస్ రెడ్డి, మానస, ఎంపీ టీసీలు రవికుమార్, ప్రతాపరెడ్డి, కాజా, వెంకటస్వామి, రామచంద్రయ్య, ఆంజనేయులు, వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యక్రమాలను బహిష్కరించిన ప్రెస్ క్లబ్

అచ్చంపేట రూరల్: అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకుల అధికార కార్యక్రమాలకు, సమావేశా లకు ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు దూరంగా ఉండాలని, వారి వార్తలను ప్రచురించడం కాని ఎలక్ట్రానిక్ మాధ్యమాలు, సోషల్ మీడియాలలో ప్రచురించరాదని అచ్చంపేట ప్రెస్ క్లబ్ సభ్యులు యూనియన్లకు అతీతంగా బుధవారం తీర్మానం చేశారు. ఈ నెల 10న ఎన్ఎస్‌యూఐ నాయకులు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాల ముట్టడికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లాలోని అచ్చంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడి సందర్భంగా అట్టి న్యూస్ కవరేజ్ చేసేందుకు వెళ్లిన మీడియాపై బీఆర్ఎస్ నాయకుడు మూడవత్ శివకుమార్ మీడియాపై అను చిత వ్యాఖ్యలు చేశాడు. అతడిపై కేసునమోదు చేయాలని మంగళవారం అచ్చంపేట పోలీసులకు ప్రెస్‌క్లబ్ తరఫున ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు తీసుకు న్న పోలీసులు ఇప్పటివరకు కేసునమోదు చేయకపోవడంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆర్అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో సమా వేశం నిర్వహించిన పాత్రికేయులు, అనుచిత వ్యా ఖ్యలు చేసిన వ్యక్తిపై చట్టప రమైన చర్యలు తీసుకునే వరకు నియోజకవర్గం వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయ కుల వార్తలు రాయొద్దని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మానంలో యూనియన్లకు సంబంధం లేకుండా అచ్చంపేట పాత్రికేయులు ప్రెస్‌క్లబ్ తరఫున అన్ని మండలాల పాత్రికేయుల కు సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందజేశారు. పాత్రికేయులు శ్రీనివాసులు రావు, దూమర్ల భాస్కర్, రావూఫ్, బాల కృష్ణ, కాలూరి శ్రీనివాసులు, జాహంగీర్, ప్రభాకర్, మూడావత్ రాములు నాయక్, సయ్యద్ షఫీ, కె.ఎల్. నారాయణ రావు, శ్రీధర్, రవింధర్ గౌడ్, బాలరాజు, తాహెర్, రమేష్, రాఘవేందర్, భరత్, సహజ నందా, శ్రీనివాసరావు, వెంకటేష్, సుధాకర్, నేనావత్ రాములు పాల్గొన్నారు.

ఓటరు జాబితా పక్రియ పకడ్బందీగా జరగాలి

- ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ- కందనూలు

ఈ సంవత్సరం సాధారణ ఎన్నికలు ఉన్నందున గత సంవత్సరం నుంచి జాబితా నుంచి తొలగించిన పేర్లను మరోమారు క్షుణ్ణంగా పరిశీలించాలని తెలంగాణ రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. బుధవారం జిల్లా కలెక్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఓటరు జాబితాలో ఒకే రకమైన ఫొటోలు ఒకటి కంటే ఎక్కువ కలిగినవి, మరణించిన ఓటర్లు, స్థానికంగా లేకుండా ఇతర ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పరుచుకున్న ఓటర్ల పేర్లను జాబితానుంచి తొలగించినట్లయితే తొలగించిన పేర్లను పునః పరిశీలించాల్సిందిగా సూచించారు. పేర్ల తొలగింపులో చాలా జాగ్రత్తలు తీసుకో వాలని మృతిచెందిన ఓటర్ల పేర్లు తొలగించడానికి మరణ ధృవీకరణ పత్రం, ఫారం 7క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. స్థానికంగా లేకపోవడం వంటి విషయంలో సంబంధిత చిరునామాకు నోటీస్ ఒకటికి రెండుసార్లు పంపించి పూర్తివిచా రణ అనంతరమే పేరు తొలగించాల్సి ఉంటుందన్నారు. ఎస్ఎస్ఆర్ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో విచారణలు చేపట్టాలని సూచించారు. బూత్‌లెవల్ అధికా రులను ప్రభుత్వం ద్వారా గౌరవ వేతనం పొందుతున్న వారిని తప్ప ప్రైవేట్ ఉద్యో గులను లేదా మహిళా సంఘాల వ్యక్తులను బీఎల్‌వోలుగా నియమించడానికి వీలులేదన్నారు. ఒకవేళ అలాంటి ఎంపికలు ఉంటే వారంలోపు పునఃనియా మకం చేసుకోవాలని తెలియజేశారు. ఓటరు నమోదు కోసం ఎస్ఎస్ఆర్ తర్వాత వచ్చిన దరఖాస్తులను బీఎల్‌వోల ద్వారా పరిశీలన చేయించి పోర్టల్‌లో నమోదు చేయించాలని తెలియజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ పి.ఉ దయ్‌కుమార్ మాట్లాడుతూ.. నాగర్‌కర్నూలు జిల్లాలోని కొల్లాపూర్, అచ్చం పేట 3 నియో జకవర్గాల పరిధిలోని 16,995 ఓటర్లు డబల్ ఎంట్రీ ఉన్నట్లు గుర్తిం చడం జరిగిందని, ఇప్పటివరకు 1,236 రెండుచోట్ల కలిగి ఉండటం లేదా స్థాని కత మార్పిడి చేసుకున్న ఓటర్ల పేర్లను పూర్తి విచారణ అనంతరమే తొలగిం చిన ట్లు తెలియజేశారు. పెండింగ్‌లో ఉన్న 15,759 దరఖాస్తులను నిర్ణిత గడువు లో పూర్తిచేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపుకలెక్టర్ మోతి లాల్, ఆర్డీవోలు నాగలక్ష్మి, హనుమాన్ నాయక్ ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ రవి కుమార్, సెక్షన్ క్లర్క్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సత్వరమే అందజేయాలి

- అదనపు కలెక్టర్ మోతిలాల్



నవతెలంగాణ -కందనూలు

జిల్లాలో రబీ 2022సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని సం బంధిత మిల్లర్లు సత్వరమే ఈ నెల 30నాటికి నేరుగా ఎఫ్‌సీఐకి అందించాలని జిల్లా రెవెన్యూ అదన పు కలెక్టర్ మోతిలాల్ మిల్లర్లను ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూల్ హిమాలయ రెస్టా రెంట్లలో జిల్లాలోని మిల్లర్ల అసోసియేషన్ సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ.. గత రబీ సంబందించిన ధాన్యం జిల్లాలో 124 మిల్లులకు అందించగా ఇప్పటివరకు 3మిల్లులు వందశాతం సీఎం ఆర్ బియ్యం ఎఫ్‌సీఐకి అందించారని, అలాగే మిగతా మిల్లులు ఎఫ్‌సీఐకి సీఎంఆర్ బియ్యం పూర్తిస్థాయిలో అందించలేక పోవడంపై మిల్లర్లపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఈనెల 30వరకు విధించిన గడు వులోగా సీఎంఆర్ బియ్యం మిల్లర్లు అది శగా సత్వర చర్యలు చేపట్టాలని సూచిం చారు. అదేవిధంగా మిల్లర్లు సీఎంఆర్ బియ్యానికి సంబంధించి వ్యవపట్టికలు సరిచూసుకోవాలన్నారు. అలాగే ఎప్పటి కప్పుడు సంబంధిత నివేదికలు కార్యా లయంలో అందించాలని సూచించారు. సీఎంఆర్ బియ్యం అందించని మిల్లుల వారీగా అదనపు కలెక్టర్, సంబంధిత అధి కారులతో కలిసి సమీక్షించారు. 80 నుండి 99 శాతం ఉన్న మిల్లులు నూరు శాతం పూర్తిచేసి ఎఫ్‌సీఐకి సత్వరమే సీఎంఆర్ బియ్యం పెట్టాలని అలాగే సీఎంఆర్ పూర్తిచేసిన మిల్లర్లతో షేరింగ్ చేసుకొని నిర్దేశించిన గడువులోపు అందించాలని బకాయి మిల్లర్లకు సూచిం చారు. అదేవిధంగా 2022 ఖరీఫ్ సంబంధించి సీఎంఆర్ బియ్యం ఎఫ్‌సీఐకి పె ట్టాలని మిల్లర్లకు సూచించారు. ఎవరైతే మిల్లర్లు గడువులోగా ఎఫ్ సీఐకి సీఎం ఆర్ బియ్యాన్ని అందజేయరో అట్టి మిల్లర్లకు రానున్న ఎండాకాలం వడ్లను అంద జేయడం జరగదని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. మిల్లర్లందరూ తమ వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలంటే తప్పని సరిగా ప్రతిరోజూ ఒక ఏసీకే బియ్యాన్ని తప్పనిసరిగా ఎఫ్సీఐకి సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా ఉందని మిల్లర్లు అంద రూ గమనించి సీఎంఆర్ని అని వెంటనే అందజేయాలని ఆదేశించారు. ఈ సంద ర్భంగా మిల్లర్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జూలూరి రమేష్ బాబు, రవికుమార్ లు మాట్లాడుతూ.. జిల్లాలో మిల్లర్లు అందరూ గడువులోగా ఎఫ్సీఐకి సీఎంఆర్ బియ్యాన్ని అందజేసేందుకు చర్యలు తీసుకుంటామని, రానున్న ఎండాకాలంలో నాగర్ కర్నూల్ జిల్లా అధిక సంఖ్యలో ఉన్నాయని వాటికన్నిటికీ సరిపోయేలా జిల్లాలో పంట సరిపోని కారణంగా, ఇతర జిల్లాల నుంచి వడ్లను అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ను వారు కోరారు. అందు కు స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లా నుంచి అందించిన వందశాతం వడ్లకు సీఎంఆర్ బియ్యాన్ని అందించి తర్వాత వాటి గురించి ఆలోచిస్తామని తెలిపారు. ఈ సమా వేశంలో డీఎస్‌వో మోహన్‌బాబు, జిల్లా మిల్లర్స్ అధ్యక్షు డు జూలూరి రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి రవికుమార్, నవీన్, రాజేష్, ఉప్పునుంతల జెడ్పీటీసీ ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకో హటావో.. దేశ్కో బచావో

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాలనరసింహ



నవతెలంగాణ -కందనూలు

బీజేపీకో హటావో.. దేశ్కోబచావో అనే నినాదంతో సీపీఐ జాతీయసమితి పిలుపులో భాగంగా ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర గోడపత్రికను బుధవారం జిల్లా కేంద్రంలో విడుదల చేశారు. ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్రకార్యదర్శి వర్గసభ్యులు ఏం బాలనరసింహ మాట్లాడుతూ.. తెలం గాణలోని 119నియోజకవర్గాలలో ఇంటింటికీ సీపీఐ పాదయాత్ర పేరుతో ప్రజాసమస్యల పరిష్కారానికి అంబేద్కర్ జయంతి రోజున 2023 ఏప్రిల్ 14నుంచి మే 15వరకు సీపీఐ పాదయాత్ర జాతీయ వ్యాప్తంగా బీజేపీకో హటావో దేశం బచావో పేరుతో దేశవ్యాప్తంగా ప్రతి రాష్ట్రంలో, ప్రతి జిల్లాలో, ప్రతి గ్రామంలో, ప్రజల వద్దకు సీపీఐ వెళ్లి బీజేపీ ప్రభుత్వ విధానాలతో దేశంలో వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను ప్రజలకు వివరించడంతోపాటు నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఓడించి వామపక్ష ప్రగతిశీల లౌకిక ప్రజాస్వామిక శక్తులతో కూడిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చే విధంగా ప్రజలను చైతన్యం చేసి పాదయాత్రలను ప్రజా పోరు యాత్రలను వివిధ రూపాయలలో చేపట్టి ప్రతి గ్రామం సందర్శించాలని సీపీఐ జాతీయ సమితి పిలుపునిచ్చింది. జిల్లాలో ఇంటింటికీ సీపీఐ పాదయాత్రను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆనంద్ జి, సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు జి. వి. వెంకటయ్య, కేశవులుగౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్, కృష్ణాజి, మారేడు శివశంకర్, ఏకాంబరం గౌడ్, పెద్దకురుమయ్య, కొత్తరామస్వామి, మధుగౌడ్, ప్రేమ్‌కుమార్, నరేష్, జంపయ్య పాల్గొన్నారు.

సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

నవ తెలంగాణ- కందనూలు

టీఎస్‌పీఎస్‌సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధు గౌడ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ లక్ష్మణాచారి భవన్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. నీళ్లు నిధులు నియామకాల కోసం సాగిన పోరాటంలో విద్యార్థులు యువత చేసిన త్యాగాల ఫలితంగానే రాష్ట్రం ఏర్పడిందన్నారు. రాష్ట్రం ఏర్పాటయ్యాక ఉద్యోగాలు వస్తాయని ఆశించిన నిరుద్యోగులకు నిరాశ ఎదురయ్యిందని అన్నారు. కష్టపడి పరీక్షలు రాసిన నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వం లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. టెన్త్ పేపర్ లీకేజ్‌లో భాగమైన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ పై న్యాయ విచారణ జరిపించాలి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, ప్రకాష్, నితిన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి సంఘం నియోజకవర్గం అధ్యక్షుడిగా మహేష్ నాయక్

వెల్దంద: మన మండల పరిధిలోని కుందారం తండా గ్రామానికి చెందిన రత్నావత్ మహేష్ నాయక్‌ను గిరిజన విద్యార్థి సంఘం కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడిగా బుధవారం నియామక పత్రం అనుకున్నాడు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ బంజారా, ప్రధాన కార్యదర్శి రోహిత్‌నాయక్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ- కొల్లాపూర్



కొల్లాపూర్ పట్టణంలోని బుధవారం 19వ వార్డుకి చెందిన జూపల్లి అనుచరుడు ఎత్తం కర్ణకర్ మాతృమూర్తి లింగమ్మ గతవారం రోజుల క్రితం అనా రోగ్యంతో మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. మండలంలోని ముక్కిడిగుండం గ్రామంలో గోవింద్‌నాయక్ మామ సభావత్ బోజ్యా నాయక్ దశదినకర్మలో పాల్గొని వారి చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జూపల్లితోపాటుగా పట్టణ కౌన్సిలర్‌లు, సింగిల్ విండో డైరెక్టర్‌లు, ముక్కిడిగుండం మాజీ సర్పంచ్, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

జెడ్పీ కార్యాలయంలో స్థాయి సంఘాల సమావేశం

కందనూలు: జిల్లా కేంద్రంలోని జెడ్పీకార్యాలయంలో బుధవారం స్థాయి సంఘాల సమావేశాలు 1వ,7వ, 6వ (ప్రణాళిక, ఆర్థిక నిర్మాణ పనులు, సాంఘిక సంక్షేమ) స్థాయి సంఘాలకు జెడ్పీ చైర్‌పర్సన్ బి శాంతా కుమారి రవీందర్ అధ్యక్షతన స్థానిక జెడ్పీ కార్యాలయంలో జిల్లా ఎస్సీ అభివృద్ధి, ఎస్సీ కార్పొరేషన్, జిల్లా బీసీ అభివృద్ధి, జిల్లా మైనార్టీ సంక్షేమం, జిల్లా గిరిజన అభివృద్ధి, మిషన్ భగీ రథ, ఆర్థిక ప్రణాళిక, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, జిల్లా రహదారులు, భవనాలు, నీటిపారుదల శాఖల అభివృద్ధి పురోగతి కొత్తగాప్రతిపాదనలు వివరాలపై చర్చించి సమీక్షించారు. జెడ్పీటీసీ సభ్యులు ముడావత్ మంత్ర్యా నాయక్, అనంత ప్రతాపరెడ్డి, శ్రీశైలం, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి: ఎంఈవో

తెలకపల్లి: మనఊరు- మనబడి కార్యక్రమం కింద ఎంపికైన పాఠశాలలలో అభివృద్ధి పనులను త్వరిత గతిన పూర్తిచేయాలని మండల విద్యాధికారి ఎస్ చంద్రుడు నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రంలో తెల్కపల్లి, లింగాల మండలాల ప్రభుత్వ పాఠశాలల ప్రధానో పాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎస్ చం ద్రుడు నాయక్ మాట్లాడుతూ.. వచ్చే విద్యా సంవత్సరం 2023-24 సంవత్సరానికి సంబం ధించి వి ద్యార్థులకు అందించే ఏకరూప దుస్తులకు సంబం ధించి పాఠశాల యాజమాన్య కమిటీ తీర్మానం చేసి వెంటనే దర్జీలకు అందజేయాలని సూచించారు. తొ లిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల యొక్క ప్రగతిని ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచిం చారు. అలాగే చైల్డ్ ఇన్ఫోలో విద్యార్థులకు సంబం ధించిన 21 అదనపు వివరాలను పాఠశాలల వారీగా త్వరగా పూర్తిచే యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రుడు నాయక్‌తో పాటు మండల తొలిమెట్టు నోడల్ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యు లు బాలస్వామి, తాహేర్ పాషా, తెల్కపల్లి, లింగాల మండలాల పాఠశాలల ప్రధా నోపాధ్యాయులు, మండల విద్యావనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



విగ్రహా ఏర్పాటుకు స్థల పరిశీలన



నవ తెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహ ఏర్పాటుకు అధికారులు ప్రజాప్రతినిధులు ముస్లిం సంఘాల బాధ్యులతో కలిసి బుధవారం స్థల పరిశీలన చేశారు. జిల్లా కేంద్రంలోని వక్ఫ్ కాంప్లెక్స్, పోస్ట్ ఆఫీస్, పుల్లారెడ్డి హస్పిటల్ దారిలో గల సర్కిల్‌లో భారతమాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ జయంత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ కల్పనా భాస్కర్‌గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ అబ్దు ల్లాఖాన్, మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా ఖాన్ ముస్లిం సంఘాల పెద్దలు, ముస్లిం యువజన సంఘాల బాధ్యులు, కలాం చౌక్ సాధన కమిటీ సభ్యులతో కలిసి బుధవారం పరిశీలన చేశారు. ప్రధాన కూడలి మధ్యలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ముస్లిం సంఘాల పెద్దలు కోరారు. ప్రధాన కూడలిలోని వక్ఫ్ కాంప్లెక్స్, పోస్ట్ ఆఫీస్ ప్రహరీ వద్ద, మార్కెటింగ్ శాఖ కాంప్లెక్స్ వద్ద విగ్రహ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలించారు. 10 నుండి 8 అడుగుల మేర విగ్రహాన్ని ఏర్పాటు చేసే విధంగా స్థలాన్ని కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. స్థల పరిశీలనలో ముస్లిం అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు హబీబ్ ఖాన్, ముహమ్మద్ సాదిక్ పాషా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుడు ముస్తాక్ అహ్మద్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ హమీద్ ఖాన్, మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా ఖాన్, ఇసాక్ మియా, యువజన సంఘం, కలాం చౌక్ సాధన కమిటీ బాధ్యులు ఇమ్రాన్ ఖాన్, సల్మాన్ ఖాన్, రియాజ్, అయ్యుబ్ ఖాన్, కలీం భాస్కర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ నీ ప్రభుత్వం ప్రకటించడంతో నేడు కల్వకుర్తి పట్టణంలోని సాయి బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో మార్కెట్ కమిటీ పాల కవర్గం సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వ్యవసా య శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, లక్ష్మారెడ్డిలు హాజరవు తారని స్థానిక నాయకులు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సింగం విజయ్ గౌడ్, వైస్ చైర్మన్‌గా కోనాపూర్ గ్రామానికి చెందిన రాజేందర్ రెడ్డిలను నియమించారు. వివిధ మండలాలకు చెందిన పలువురు ముఖ్య నాయకులు డైరెక్టర్‌గా నియమించారు.

దాహం తీర్చండి

- మండల సమావేశంలో సర్పంచ్‌ల మొర



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండల కేంద్రంలో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీపీ ఉమామహేశ్వరమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పదిమంది సర్పంచులకుగాను నలుగురే హాజరైయ్యారు. పలు శాఖల అధికారులు డుమ్మ కొట్టడంతో మండల ప్రజలు విమర్శిస్తున్నారు. అయితే ఇదిలా ఉండగా ఈ సమావేశంలో అధికారులు నివేదిక చదివి వినిపించి మామ అనిపించారు. మల్లేశ్వరం గ్రామ సర్పంచ్ తిరుపతి నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు మం చినీరు అందించాలన్న లక్ష్యం కాస్త నీరు కారుతుందని గ్రామాల్లో మిషన్ భగీరథ నుంచి వచ్చే మంచినీరు రాకపోవడంతో వేసవికాలం కావడంతో గ్రామాల్లో తాగునీరు సౌకర్యం లేక ప్రజలు అల్లాడుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. మల్లేశ్వరం గ్రామానికి మిషన్‌భగీరథ నీరురాక దాదాపుగా20రోజులు అవుతుందని మిషన్‌భగీరథ ఏఈ రామాంజనేయులును సభలో నిలదీయగా, పాతలైన్లు కావడంతో కొన్నిచోట్ల పైపులైన్‌లు లీక్ కావడంతో ఈ ప్రాబ్లం తలెత్తిందని అన్నారు. గ్రామాలకు తాగునీరు సమస్య లేకుండా చూస్తామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఎంగంపల్లి తండా సర్పంచ్ గోపినాయక్ మాట్లాడుతూ.. మా గ్రామంలో ఉపాధి హామీ పనులు జరగడంలేదని అన్నారు. వేసవి కాలం కావడంతో గ్రామాల్లో పనులు లేక ప్రజల అల్లాడుతుంటే ఉపాధి పనికల్పించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారని ఆయన నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఎంపీవో భారత్, సర్పంచ్ సువర్ణమ్మ, జిల్లా కో- ఆప్షన్ మతిన్, ఎంపీటీసీలు సుమలత, బాలీశ్వరమ్మ, వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు శ్రీనివాస్‌రెడ్డి, మండల వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, ఏపీఎం గౌసుద్దీన్, ఏపీవో మోహన్ కృష్ణ, ఏఈ సాయిరాం, ఐసీడీఎస్ సూపర్వైజర్ రత్నమాల, సింగిల్ విండో చైర్మన్ విజయ రామారావు, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతిని జయప్రదం చేయండి

గట్టు : అంబేద్కర్ జయంతి జయప్రదం చేయాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి మండలం అధ్యక్షుడు బలరాంనాయుడు కోరారు. బుధవారం మండలకేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడారు.ఏప్రిల్ 14న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయ ంతిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్య అతిథులుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్, కన్వీనర్ బుచ్చిబాబు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులు, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలుతరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలోఉపాధ్యక్షుడు దయాకర్ కార్యదర్శి నరేష్, ఆలూరు వెంకట్రాములు, హులిగప్ప,వీరన్న,శివన్న,హనుమంతు,నరసింహ, మల్దకల్, సురేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
గద్వాల, నారాయణపేట
4 గురువారం 13 ఏప్రిల్ 2023

విజేతలకు బహుమతుల ప్రదానం



గట్టు : మండలంలోని బల్గేరా గ్రామంలోని దిగంబర స్వామి జాతర సందర్భంగా గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. గెలుపొందిన వారికి జెడ్పీటీసీ బాసు శ్యామల బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రికెట్ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సమానంగా తీసుకోని ముందుకు పోవాలని అన్నారు. విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు. మొదటి బహుమతి దాత బాసు శ్యామల హనుమంతు నాయుడు రూ.40000 విజేత జట్టు గట్టు రేంజర్స్ , రెండో బహుమతి దాత ఎంపీటీసీ రూపవతి కిష్టప్ప రూ. 25 వేలు, జీఆర్‌జీటీం మూడో బహుమతి దాత టీచర్ రంగన్న రూ.15000 వేలు పంచముఖి బ్రిక్స్‌కు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో నూరుబాషా , బాసు నాయుడు, గట్టు రమణ, బాసు గోపాల్, రామకృష్ణ, గట్టు సాయి, రమేష్, తిమ్మప్ప, రాజా గోపాల్, పొగాకు ఈరన్న, నాయుడు, వీర రెడ్డి , ఈరన్న, బుగ్గల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోళ్లు పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్



నారాయణపేట టౌన్ : జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాల్లో కృష్ణనది తీర ప్రాంతాలలో వరి కోతలు ప్రారంభమయ్యాయని, వచ్చేవారం నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. యాసంగిలో దాదాపు 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.2060 మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 105 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఐకేపీ ద్వారా 46 కేంద్రాలు పీఏసీఎస్ ద్వారా 56 మరి కొన్ని మెప్మా ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. వ్యవసాయ విస్తీర్ణ అధికారులు తేమ యంత్రమ్ ద్వారా తేమశాతం కొలిచి టోకెన్లు జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల దగ్గర రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని మార్కెటింగ్ పీడీ డీఆర్డీఓ ను ఆదేశించారు. జిల్లాలో 1500 టార్పాలిన్లు,175 తేమ కొలిచే యంత్రాలు, సరిపడే తూకం చేసే యంత్రాలు సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. తూకం యంత్రాలను వారం రోజులలో కొలతలు తూనికల శాఖ ద్వారా పరిశీలించి ఆమోదముద్ర వేయించాలని మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ధాన్యం సేకరణకు 40 లక్షల గన్నీ బ్యాగులు అవసరం కాగా జిల్లాలో ఇప్పటివరకు 20 లక్షల గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉన్నట్లుతెలిపారు. మరో 20 లక్షల గన్ని బ్యాగులు త్వరలో జిల్లాకు రానున్నాయని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన వెంటనే తూకం చేసుకొని సేకరించి ధాన్యం రైతు వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. అక్కడినుంచి ఆయా మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీలు సిద్ధం చేసుకోవాలని ట్రాన్స్పోర్ట్ టెండర్ దారులను ఆదేశించారు. గత సంవత్సరం దాన్యం తీసుకొని మిల్లింగ్ చేసి ఎఫ్ సి ఐ కి అప్పగించడంలో నిర్లక్ష్యం చేసిన మిల్లర్లకు ఈ సారి ధాన్యం ఇవ్వడంలో పునరాలోచన చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పీడీ డీఆర్డీఓ గోపాల్ నాయక్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి జాన్ సుధాకర్, మార్కెటింగ్ అధికారిణి బాలమణి, పౌరసరఫరాల అధికారి శివప్రసాద్, డీఎం సివిల్ సప్లై హతిరం, మిల్లర్లు అసోసియేషన్ ట్రాన్స్పోర్ట్ అసోసియేషన్ పాల్గొన్నారు.

డైరీ ఆవిష్కరణ..



నారాయణపేట టౌన్ : తెలంగాణ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం 2023 సంవత్సరపు దైనందిని డైరీని నా. పేట జెడ్పీ చైర్ పర్సన్ కలాల్ వనజ ఆంజనేయులు గౌడ్ బుధవారం ఆవిష్కరించారు. సంఘం సభ్యులుశాలువాతో చైర్‌పర్సన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జీ. శ్రీనివా సరావు, ముఖ్య కార్యనిర్వహణఅధికారి జ్యోతి,పేట జిల్లా శాఖ సంఘ అ ధ్యక్షులు రామచంద్ర రావు, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ కుమార్, కార్యవర్గ స భ్యులు, సంఘ ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- పంచాయతీ కార్యదర్శి శీనివాసరావు



మరికల్ : ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చే ందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక స్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు, సర్పంచ్ కే గోవర్ధన్ కలిసి మంగళవారం ప్రారంభించారు. మండలకేంద్రంలో బస్టాండ్ కూడలిలో సమీకరణ అధికంగా ఉండడాన్ని గమనించి కలెక్టర్ ఆదేశాల మేరకు..చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతి థిగా జెడ్పీ వైస్‌చైర్మన్ సురేఖ రెడ్డి, వైస్ ఎంపీపీ రవి కుమార్, ఎంపీఓ బాలాజీ, బీఆర్ఎస్ నాయకులు రాజమూరు కొండారెడ్డి, లంబడి తిరుపతయ్య ,లంబడి, రాములు,ఎస్. చంద్రశేఖర్, వార్డ్ సభ్యులు రామకృష్టారెడ్డి, నాగరాజ్, జీ. మల్లేష్, కమల్, గ్రామపంచాయతీ,ఆర్టీసీ సిబ్బంది, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన



మరికల్ : మరికల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రాఘవేందర్ రెడ్డి సీపీఆర్‌పై ఆరోగ్య సిబ్బంది, ప్రజలకు అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి స్పృహ కోల్పో యిన , కళ్లు తిరిగిపడిపోయిన,హార్ట్ ఎటాక్ వచ్చినా.. వెంటనే ఆ వ్యక్తికి పునర్జీ వనం ఏ విధంగా చేయాలనే దానిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో అరవింద్, బాలాజీ, జెడ్పీ వైస్ చైర్మన్ సురేఖ రెడ్డి, వైస్ ఎంపీపీ రవి కుమార్, సర్పంచ్ కే గోవర్ధన్, ఎంపీటీసీ సీమ గోపాల్, వార్డ్ మెంబర్ నాగ రాజ్, రామకృష్టారెడ్డి, జీ. మల్లేష్, ఆశా వర్కర్లు, ఏఎన్‌తంతంతంతంతంతంతంతఎంలు, సూపర్‌వైజర్లు , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ఊట్కూర్ : మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ సుమంగళ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఎదుగుదలకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలపై ఆమె వివరించారు. ప్రతి చిన్నారికి చేరాల్సిన పౌష్టికాహారంపై ఆరతీశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ శ్రవంతి, చిన్నారులు,

ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్



ధరూర్ : ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓటర్ల వివరాలను మరోసారి పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు.బుధవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టీ. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో ఓటర్ జాబితాలో పీ.ఎస్.ఈ ఎంట్రీ ధృవీకరణ, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ, బూత్ లెవెల్ అధికారుల నియామకం తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ ఫోటో సిమిలర్ ఎంట్రీ మొదటి దఫా కింద క్షేత్ర స్థాయిలో తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లిన, మరణించిన వారి పేర్లు, డూప్లికేట్ ఓట్లు జాబితా నుంచి తొలగి ంచామన్నారు.తొలగించిన ఓట్లకు సంబ ంధించి పూర్తి సమాచారం తమ వద్ద అందుబాటులో ఉండాలని, తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు అవసరమైన డాక్యుమెంట్లు ఉన్నాయో లేవో ధ్రువీకరించాలని పేర్కొన్నారు. ఓటరు జాబితా రూపకల్పనలో బూత్ స్థాయి అధికారులు కీలకపాత్ర పోషిస్తారని అన్నారు. ప్రైవేట్ వ్యక్తులను బూత్ స్థాయి అధికారులుగా నియమించవద్దని, ఎక్కడైనా అలాఉంటే ఏడు రోజులలో తొలగించి ప్రభుత్వ సిబ్బందినీ నియ మిం చాలని సూచించారు. అనంతరం సంబంధిత అధికారులతో కలెక్టర్ వల్లూరు క్రాంతి ఓటర్ల జాబితా పై పలు సూచనలు చేసి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఫోటో సిమిలర్ ఎంట్రీలను ఆర్డీవోలు, తాహసీల్దార్లు ప్రత్యేకంగా పరిశీలించాలన్నారు. అర్హులైన వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా నుంచి తొలగించిన పేర్ల వివరాలు మరోసారి పరిశీలించి ఎన్నికల కమిషన్ నిబంధనల మేర డాక్యుమెంట్లు సంతకాలు ఉన్నాయో లేవో తనిఖీ చేయాలని కలెక్టర్ రెవెన్యూ డివిజన్ అధికారులు, తాహసీల్దారులకు సూచించారు.

లబ్ధిదారుల విచారణ పూర్తి చేయాలి : కలెక్టర్



ధరూర్ : రెండో విడుత గొర్రెల పంపిణీకి జాబితాలోని లబ్దిదారుల విచారణ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం పై పశుసంవర్ధక శాఖ అధికారి, ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడుత గొర్రెల పంపిణీలో గతంలో జాబితాలోని లబ్దిదారులను పూర్తిస్థాయిలో విచారించాలన్నారు. వలస వెళ్లిన వారు ఎంతమంది ఉన్నారని, వారిని విచారించి నివేదికలు త్వరగా పంపాలని ఆదేశించారు. వారి కులం, ఇతర వివరాలు అన్ని ఆన్లైన్లో పొందుపరచాలని ఆదేశించారు. నాలుగు మండలాలలో పూర్తయినదని, మిగతా మండలాలలో పూర్తి చేయాలనీ,రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రారంభించనున్నందున మండలాల వారీగా అట్టి నివేదికలను పంపాలని ఆదేశించారు.

అనంతరం ఎంపీడీఓలతో..

ఈ నెల 14న డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహావిష్కరణకు ప్రతి బస్సులో 50 మంది చొప్పున తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 14న హైదరాబాదులో 125 అడుగుల డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ జరగనున్నందున నియోజకవర్గం నుంచి 300 మందిని ఆరు బస్సులలో తరలించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. 14న ఉదయం 6:30 గంటలకు బస్సులు తరలి వెళ్లాలని, బస్సులోనే టిఫిన్, తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. మధ్యాహ్నం క్వాలిటీ భోజనం ఏర్పాటు చేయాలని, హైదరాబాదులో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా సమయానుకూలంగా హైదరాబాద్ వెళ్లాలన్నారు. సభ ముగిసిన తరువాత వారిని రాత్రి భోజనం చేయించి తిరిగి వారి స్వస్థలాలకు బాధ్యతగా వదిలి పెట్టావలసిన బాధ్యత అధికారులదే అని ఆదేశించారు. బస్సులో వచ్చే ప్రజల పేర్లు, వారి ఫోన్ నెంబర్లను నమోదు చేసుకోవాలన్నారు. వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ప్రతి బస్సులో మెడికల్ కిట్టుతో పాటు పోలీస్ సిబ్బంది ఉండేలా చూడాలన్నారు.గద్వాల నియోజకవర్గానికి డీపీఓ శ్యాంసుందర్, అలంపూర్ నియోజకవర్గానికి ఏ పీడీ నాగేంద్రం ఇన్చార్జిలుగా ఉంటారని తెలిపారు. ఇందుకు సంబంధించిన రూట్ మ్యాప్ లను పంపినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశం లో ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్ బాబు, డీపీఓ శ్యామ్ సుందర్, అసిస్టెంట్ డీ ఆర్‌డీఎ నాగేంద్రం, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

జీపీలు ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా పనులు చేసుకోవాలి

- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి గ్రామపంచాయతీలో ఎన్ఆర్‌జీఎస్ ద్వారా పనులు చేసుకోవాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉట్కూర్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2:30గంటలకు మండల సమావేశం వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్ అధ్యక్షతన ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల ఉన్న కంపచెట్లు వెంటనే తొలగించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు మండలంలో ఎన్ ఆర్ ఈజీ ఎస్ నిధులను అన్ని గ్రామపంచాయతీ లకు వర్తించుకొని పనులు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ నివేదికలో సభా దృష్టికి చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ హనుమంతు మాట్లాడుతూ 4 ఎద్దులు , నాలుగు గేదెలు , ఒక ఆవు అనారోగ్యమై మృతి చెందుతున్న సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. పశువులకు అత్యవసర సమయంలో చికిత్స కోసం 962 వాహనాన్ని సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. ఉట్కూర్ సర్పంచ్ సూర్య ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ కాంట్రాక్టు పనిచేసిన బిల్స్ చేయడంలో ఏఈ నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాంటిది ఏమి లేదని ఏఈ సమాధానం ఇచ్చారు. ఏపీ స్విచ్ వేయటం లేదని ఎంపీటీసీ హనుమంతు ఆరోపించారు . అధికారులు వెంబడి వడి పని చేసుకోవాలని సూచించారు. పులిమామిడి గ్రామ సర్పంచ్ సూరయ్య గౌడ్ మాట్లాడుతూ చిన్న కుటుంబాలకు వేయి రూపాయల నుంచి1500 దాకా కరెంట్ బిల్ వస్తుందన్నారు. చిన్నపొర్ల సర్పంచ్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మైనార్టీ కాలువనీయులు విద్యుత్ స్తంభాల ఏర్పడి చేసి సంవత్సరాలవుతున్న ఇప్పటివరకు విద్యుత్ వైర్ అమర్చడం లేదని వెంటనే సమస్య పరిష్కరించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ మండలంలో 8 మంది లైన్ మెన్ ఉండాల్సిందిగా ఇద్దరు ఉండడంతో కొంత సమస్య ఏర్పడిందని పేర్కొన్నారు. అనంతరం ఎంపీటీసీ హనుమంతు మాట్లాడుతూ పక్క మండలాల్లో ఎంపీటీసీలు ఒక్కొక్కరూ ఎనిమిది నుంచి పది లక్షల నిధులతో అభివృద్ధి పనులు చేశారని, ఇక్కడ మాత్రం ఎంపీటీసీలకు సంబంధించిన నిధులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇందుకు ఎంపీడీవో స్పందించి మాట్లాడుతూ వారం పది రోజులు ఎంపీటీసీ లతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరిస్తామన్నారు. లక్ష్మి పల్లి సర్పంచ్ భాస్కర్ మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి ఏర్పడిందని వెంటనే పరిష్కరించాలని సభా దృష్టి తీసుకొచ్చారు. అడవి శాఖ వెలుగు వైద్యం విద్య వ్యవసాయం ఆయా శాఖల ఐసీడీఎస్ అధికారులు తమ నివేదికలను సభ దృష్టికి తీసుకొవచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ ఎంపీడీవో కాళప్ప ,తాహసీల్దార్ తిరుపతి, పీఏసీఎస్ చైర్మన్ బాల్ రెడ్డి, ఎంఈఓ వెంకటయ్య ,ఐసీడీఎస్ సూపర్వైజర్ గీత , కో ఆప్షన్ నెంబర్‌తో పాటు వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేటి సమాజానికి ఫూలే దంపతులు ఆదర్శం

- ఫూలే దంపతుల విగ్రహాలావిష్కరణలో ఎమ్మెల్యే



నర్వ : నేటి సమాజానికి పూలే దంపతులు ఆదర్శనీయమని ఎమ్మెల్యే చిట్టెం రా మ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నర్వ మండలంలోని రాయికోడ్ గ్రామంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి, ఎంపీపీ జాయారాములు శెట్టి, సర్పంచు సుశీల ,మండల ప్రజాప్రతినిధులలు, పూలే కమిటీ నిర్వాహకులతో కలిసి విగ్రహావిష్కరణ చేశారు. పూలే వ్యవస్థాపక క మిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూలే దంపతుల విగ్రహావిష్కరణ ప్రారంభో త్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి హాజరై మాట్లాడారు. విద్య తోనే సమాజంలో మా ర్పు తీసుకురావచ్చుని చెప్పిన గొప్ప సంఘ మేధావి సావిత్రిబాయి పూలే,స్త్రీల విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీ బాయి పూలే అన్నారు.నారాయణపేట జిల్లాలోనే మొట్ట మొద టగా నర్వ మండలంలోని రాయికోడ్ గ్రామంలో మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. విగ్రహాలను ఏర్పాటు చేసుకున్న విగ్రహ వ్యవస్థాపక కమిటీకి,సహాయ సహకారాలు అందించిన వారికి, గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు దండు అయ్యప్ప, మహే శ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వీణా వతి, పీఏసీఎస్ డైరెక్టర్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు డాక్టర్ అశోక్ కు మార్, సభఆహ్వాన ఉపన్యాసకులు ఎం.మల్లేష్ టీచర్, సభాధ్యక్షుడు రామాంజనేయులు గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎం. నారాయణ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు వాకిటి శ్రీహరి,ప్రశాంత్ కుమార్ రెడ్డి, చెన్నయ్య సాగర్, డీ. కృష్ణా రెడ్డి, నాగరాజు గౌడ్, ఆయా గ్రామాల ప్రజలు పూలే వ్యవస్థాపక కమిటీ సభ్యులు పీ.రవి కుమార్,జీ అంజి, రామంజ నేయులు గౌడ్, మల్లన్ కోటి శంకర్, ఉప్పరి రవి, కం దుకూరి శ్రీనివాసులు, మ్యాతరి గోపాల్ ,కే రాము, అశోక్, శివశంకర్,ఎంఅనీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

అలంపూర్ : ఇంటింటికీ సీపీఐ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ తాలూకా కార్యదర్శి పెద్దబాబు పిలుపునిచ్చారు. బుధవారం అలంపూర్ లో ఇంటింటికి సీపీఐ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దబాబు మాట్లాడుతూ ఇంటింటికి సీపీఐ కార్యక్రమ ప్రారంభను ఈ నెల 14న హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు, ముగింపు సభను మే 14న కొత్తగూడెం నందు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజ, జాతీయ కార్యదర్శి నారాయణ, అజీజ్ పాషా, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, ఏఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జిత్ కౌర్, రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు హాజరవుతారని తెలిపారు.

నిజాయితీపరుడిని కోల్పోయాం

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు



ఉండవల్లి : కేవీపీఎస్ ఉద్యమానికి బలోపేతంగా నిలిచిన పరశురాముని కోల్పోవడం బాధాకరమని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు అన్నారు. బుధవారం ఉండవెల్లి మండల కేంద్రం కమిటీ ఆధ్వర్యంలో పరశురాముడు రెండో వర్ధంతిసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు ఉద్యమాన్ని నడి పిన గొప్ప కార్యకర్త అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అంకిత భా వంతో పని చేశారని అన్నారు. కేవీపీఎస్ బలోపేతం కోసం కృషి చేశారని అ న్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఆయన స్వగ్రామం షేక్పల్లి ,ఉండవెల్లి మండలం లో వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఉద్యమాల పాల్గొంటు ండేవా డని పేర్కొన్నారు.రైతు ,కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ అనేక పోరా టాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దిలేటి, కేవీపీఎస్ , సీఐటీయూ జిల్లా నాయకులు వెంకటేష్ , నర్సింహ , వెంకటస్వామి, రాంబాబు , విక్రం , మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత



గట్టు : మండలంలోని చాగదోని గ్రామానికి చెందిన ఎస్. వజ్రమ్మకు ఐదు లక్షల రైతుబీమా చెక్కును చాగదోన గ్రామంలో ఎంపీపీ స్వగృహంలో మంగళవారం అందజేశారు. గత నెలలో అనారోగ్యానికి గురై ఆమె మృతి చెందింది. హరిజన చిన్న బొడ్డన్న రైతు బీమా సౌకర్యం ఉండటంతో వారి కుటుంబ సభ్యులకు చెక్కు అందించారు.ఈ సందర్భంగా ఎంపీపీమా ట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతు సంక్షేమంలో భాగంగా ఉచిత విద్యుత్, రైతు బీమా, వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు ఎండీ సుభాన్ , గురన్న, ఈరన్న , జయరాంగౌడ్, నర్సింలు,అశోక్, రవి , భాస్కర్ , ఈరన్న , వీరేష్ పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లు వేయాలని వినతి

మాగనూర్ : మాగనూర్ మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద ఎన్ హెచ్ 167వేవద్ద స్పీడ్ బ్రేకర్ వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో తాహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. గతంలో మాగనూరు మండల కేంద్రంలో కొత్తగా నిర్మాణం చెందిన ఎన్ హెచ్ 167 హైవే మాగనూరు బస్టాండ్ వద్ద దాదాపు ఆరుగురు ప్రాణాలు కోల్పోవడం జరిగిందని పేర్కొన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బాలరాజ్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు కాపాడాలంటే స్పీడ్ బ్రేకర్లు తప్పకుండా వేయాలని డిమాండ్ చేశారు. లేనిచో కలెక్టర్ ముట్టడికి, రాస్తారోకో చేపట్టనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల నాయకులు నర్సింలు , మారెప్ప , నయిం, సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం 'కళ్యాణ లక్ష్మి'



ఊట్కూర్ : కళ్యాణ లక్ష్మి పథకం పేదల బతుకుల్లో వెలుగు నింపిందని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం లో కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ ఆనందంగా ఉండాలని కేసీఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్‌చ, ఎంపీడీవో కాళప్పతో పాటు వివిధ గ్రామాల ప్రజాప్రతి నిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే మట్టి మాఫియా..
పట్టించుకోని మైనింగ్ అధికారులు

ధరూర్ : గద్వాల పట్టణంలో పట్టపగలే మట్టి మాఫియా. పట్టించుకోని మైనింగ్ అధికారులు,పోలీసు అధికారులు. యధేచ్ఛగా రూరల్ పోలీస్ స్టేషన్ ముందే పోతున్న కూడా చూసిచూడనట్లు వ్యవహ రిస్తున్న అధి కారులు. వీరాపురం శివారులోని ప్రభుత్వ భూములలో మట్టిని త్రవ్వి అమ్ముకుంటున్న మట్టి మాఫియా, అన్నీ తెలిసి కూడా మైనింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నా మరో వర్గం మట్టి మాఫియా. పట్టపగలే మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు నువ్వా నేనా అంటూ పోటాపోటీగా ఓవర్ స్పీడ్ తో వెళుతున్నట్లు సమాచారం.ఈ మట్టి మాఫియా ట్రాక్టర్ల నుంచి ఎలాంటి ప్రమాదం జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బుడకల ప్రకాష్ అధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు,యువజన నాయకుడు శ్రవణ్ కుమార్ హాజరై జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా లోని మహనీయుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం నాయకులు..ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు..

